ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22.06.2024 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నీట్ యూజీ పరీక్ష, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ -NTA నూ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పలు విద్యార్థి సంఘాలు నిరసనల కార్యక్రమాలు చేపట్టాయి. ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రతినిధి చనగాని దయాకర్ హైదరాబాద్ లో దీక్ష చేపట్టారు.

2. ఆదివాసీ మహిళలపై దాడులు చేసేవారిని ప్రభుత్వం ఊపేక్షించబోదని, కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.

3. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులు, వనరులను కుట్రపూరితంగా తాకట్టు పెడుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది.

4. తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**Neet-విద్యార్థి సంఘాలు:**

నీట్ పరీక్షను, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ -NTA నూ వెంటనే రద్దు చేసి, పరీక్షను తిరిగి నిర్వహించాలని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ డిమాండు చేశారు. పలు విద్యార్థి సంఘాల నాయకులతో కలసి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి నివాసాన్ని చుట్టుముట్టేందుకు ప్రయత్నించటంతో వారిని పోలీసులు నల్లకుంట పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ... నీట్ పరీక్ష రద్దు చేసి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ విషయమై తమకు అపాయింట్ మెంటు దొరకకపోవటంతో, ఐక్య యువజన, విద్యార్థి సంఘాల నాయకులందరూ కేంద్ర మంత్రి నివాసం వద్ద నిరసన తెలిపే ప్రయత్నం చేశామన్నారు. నీట్ విద్యార్థుల డిమాండ్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్ళాలని ఆయన కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. పేపర్ లీకేజీపై సుప్రీం కోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలన్నారు. NSUI, AISF, SFI, PDSU సహా పలు విద్యార్థి సంఘాల నాయకులు ఈ నిరసనలో పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాయగా, తెలుగు రాష్ట్రాల నుండి 60 వేల మంది పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇలా ఉండగా, నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండు చేస్తూ, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రతినిధి చనగాని దయాకర్ హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దీక్ష చేపట్టారు. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి, CBI తో విచారణ జరపించాలని కోరారు. NTA డైరెక్టర్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండు చేస్తూ, విశ్వ విద్యాలయం మెయిన్ లైబ్రరీ వద్ద దీక్ష చేపట్టారు. పలువురు విద్యార్థి నాయకులూ ఆయనకు సంఘీభావం తెలిపారు. ----MSL

JUPALLY MINISTER

ఆదివాసీ మహిళలపై దాడులు చేసేవారిని ప్రభుత్వం ఊపేక్షించబోదని, కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్

ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి తాండకు చెందిన ఆదివాసీ మహిళను మంత్రి ఈ ఉదయం పరామర్శించారు. బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ... ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని చెప్తూ... 2 లక్షల రూపాయిల ఆర్థిక సహాయం ప్రకటించారు. వారి ముగ్గురు ఆడపిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తామని మంత్రి చెప్పారు. పనికి రావడం లేదని, చెంచు మహిళపై అదే గ్రామానికి చెందిన యాజమని ఆదీవాసి మహిళపై అమానుష దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే.

PTC, NAGARKARNOOL

బీఆర్ఎస్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులు, వనరులను కుట్రపూరితంగా తాకట్టు పెడుతున్నాయని బీఆర్ఎస్ కార్యానిర్వహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు. ఇప్పటికే నదీ జలాల వాటాను వదులుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ప్రజలకు అర్థం అయిందని, తాజాగా BJPకి మద్దతిస్తూ సింగరేణి బొగ్గు గనుల ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని బొగ్గు గనులను వేలం ప్రయత్నాన్ని, తమ ప్రభుత్వం వ్యతిరేకించడం వల్ల తట్టెడు బొగ్గు కూడా ఆ కంపెనీలు ఉత్పత్తి చేయలేకపోయాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గనులను కేటాయించినా, కేవలం రాష్ట్ర ప్రభుత్వ విధానం వల్లనే ఆ కంపెనీలు సింగరేణి బొగ్గును తవ్వలేకపోయాయని పేర్కొన్నారు. -----MSL

RUNA MAFI

ఈ ఏడాది ఆగస్టు 15లోపు రెండు లక్షల రూపాయిల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నిన్న సాయంత్రం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రివర్గం ఇందుకు ఆమోదం తెలిపింది. శాసనసభ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వస్తే రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని

ఇచ్చిన హామీని అమలు చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... 2018 డిసెంబర్ 12వ తేది నుంచి 2023 డిసెంబర్ 9వ తేదిల మధ్య రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు. త్వరలోనే దీనికి సంబంధించిన అర్హతా ప్రమాణాలతో జీవో విడుదల చేస్తామన్నారు

MSL

SIRICILLA SEASONAL

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనుల ప్రణాళిక పూర్తి చేయాలని చెప్పారు. నిల్వ నీళ్లు ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, ప్రతి ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా మంగళ, శుక్రవారాల్లో డ్రై డే పాటించాలని కలెక్టర్ సూచించారు.

PTC, Siricilla

SPEAKAR

ఆంధ్రప్రదేశ్ 3వ శాసనసభా సభాపతిగా చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయ్యన్న పేరును ప్రొటెం స్పీకర్ బుచ్చయ్య చౌదరి ప్రకటించారు. నూతన స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన అయ్యన్నను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ పక్షనేతలు గౌరవప్రదంగా సభాపతి స్థానంలో కూర్చోబెట్టారు.

Desk

BJP-ధర్నా:

గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షలో ఒక పోస్టుకి వెయ్యి మంది అభ్యర్థుల అర్హత పొందేలా నిష్పత్తి ఉండాలి . డిమాండు చేస్తూ బీజేపీ రాష్ట్ర యువ మోర్చా TGPSC కార్యాలయం ఎదుట నిరసన చేపట్టింది. విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై కమిషన్ ఎదుట ధర్నా చేసిన బీజేపీ యువ మోర్చా

కార్యకర్తలు గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో పోస్టులను అదనంగా చేర్చాలని, 25 వేల టీచర్ పోస్టులతో మెగా DSC నిర్వహించాలని డిమాండు చేశారు. హామి ఇచ్చినట్టుగా జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు. మోర్చా రాష్ట్ర అధ్యక్షులు S మహేందర్ మాట్లాడుతూ, నిరుద్యోగుల పక్షాన మోర్చా పోరాడుతుందన్నారు. --------MSL

**SPOORTHI**:

ఈ ఏడాది UPSC ర్యాంకులు సాధించిన ర్యాంకర్ల బృందం స్ఫూర్తి పేరిట – వందమంది పేద బాలికలకు సుకన్యా సమృద్ధి ఖాతాలకు నిధులు సమకూర్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం కాంపస్ లో Jama-i-Osmania తపాలా కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విషయాన్ని పోస్టు మాస్టర్ జనరల్ TM శ్రీలత తెలియజేశారు. మంచి ఉద్దేశ్యం కోసం నిధులు సమకూర్చిన ర్యాంకర్లను ఆమె అభినందించారు. ----MSL

GROUP-1

గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఓఎంఆర్ షీట్లను ఎల్లుండి సాయంత్రం 5 గంటల నుంచి వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచుతామని TGPSC ఒక ప్రకటనలో తెలిపింది. అభ్యర్థులు తమ లాగిన్ వివరాలతో సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని, పరీక్ష నిర్వాహణలో పారదర్శకతత పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది. కాగా, పేపర్ లీకేజీలతో పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఈ నెల 9న నిర్వహించారు.

PN

**CPGET-2024**

ఏంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంఈడీ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ (CPGET) రాత పరీక్షలను జూలై 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. 45 సబ్జెక్టులకు మూడు విడతల్లో పరీక్షలు జరుగుతాయని చెప్పారు. సీట్ల కంటే తక్కువ దరఖాస్తులు రావడంతో ఏంఏ అరబిక్, కన్నడ, మరాఠీ, పర్షియన్, థియేటర్ ఆర్ట్స్, ఎమ్మెస్సీ ఎలక్ట్రానిక్స్ కోర్సులకు పరీక్షలు ఉండవని

పేర్కొన్నారు. కాగా, అభ్యర్థులు  జులై 3వ తేదీ నుంచి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు.

DESK

WEATHER UPDATE

తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు  తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. కాగా, రేపు పలుచోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. కాగా,  ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, జనగాం, సిద్ధిపేట్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు రేపు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

PN

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిన్న రాత్రి భారీ వర్షం కురిసింది. సాయంత్రం నుంచి రాత్రి వరకు వర్షం కురవడంతో పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా నీరు చేరింది.

PTC, SIRICILLA

NIRMAL- COMPLAINTS

ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడానికి ఇకపై ప్రతి రోజా ఫిర్యాదులను స్వీకరిస్తామని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణితో పాటు మిగతా పని దినాలలో కూడా  ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజల ఫిర్యాదులను స్వీకరించడానికి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేశామన్నారు.

PTC, Nirmal

NALGONDA- PRAJAVANI

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వచ్చే సోమవారం నుంచి అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దారులతో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దూరప్రాంతాల ప్రజలు జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో... సమస్య పరిష్కారానికి ప్రతి మండలంలో ప్రత్యేక అధికారులను నియమించామని పేర్కొన్నారు.

PTC,NALGONDA

SANGAREDDY-DHARANI

సంగారెడ్డి జిల్లాలో ధరణి భూ సమస్యల పరిష్కారానికి వేగవంతం చేయాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ధరణి భూ సమస్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... భూ బాధితుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, రైతులను ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు.

PTC, SANGAREDDY

**GIS: WARANGAL**

వరంగల్ పట్టణంలో జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జీఐఎస్) అమలుకు అవకాశాలను పరిశీలించాలని గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో జియో విస్టా టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ... కంపెనీ ప్రతినిధులు కమీషనర్ కు జీఐఎస్ అమలు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నగరంలోని రోడ్ల నెట్ వర్క్, నీటి సరఫరా తీరు, డ్రైనేజీ సంబంధిత సేవలను సాంకేతికతను ద్వారా మరింత సమర్థవంతంగా అందించవచ్చని చెప్పారు.

**BRS-బొగ్గు:**

**CPGET-2024**

ఏంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంఈడీ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ (CPGET) రాత పరీక్షలను జూలై 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. 45 సబ్జెక్టులకు మూడు విడతల్లో పరీక్షలు జరుగుతాయని చెప్పారు. సీట్ల కంటే తక్కువ దరఖాస్తులు

రావడంతో ఏంఏ అరబిక్, కన్నడ, మరాఠీ, పర్షియన్, థియేటర్ ఆర్ట్స్, ఎమ్మెల్సీ ఎలక్ట్రానిక్స్ కోర్సులకు పరీక్షలు ఉండవని పేర్కొన్నారు. కాగా, అభ్యర్థులు జూలై 3వ తేదీ నుంచి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు.

DESK

**GIS: WARANGAL**

వరంగల్ పట్టణంలో జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జీఐఎస్) అమలుకు అవకాశాలను పరిశీలించాలని గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో జియో విస్టా టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ... కంపెనీ ప్రతినిధులు కమీషనర్ కు జీఐఎస్ అమలు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నగరంలోని రోడ్ల నెట్ వర్క్, నీటి సరఫరా తీరు, డ్రైనేజీ సంబంధిత సేవలను సాంకేతికతను ద్వారా మరింత సమర్థవంతంగా అందించవచ్చని చెప్పారు.

PTC, Warangal

**GROUP-1**

గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఓఎంఆర్ షీట్లను ఎల్లుండి సాయంత్రం 5 గంటల నుంచి వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచుతామని TGPSC ఒక ప్రకటనలో తెలిపింది. అభ్యర్థులు తమ లాగిన్ వివరాలతో సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని, పరీక్ష

నిర్వాహణలో పారదర్శకతత పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది. కాగా, పేపర్ లీకేజీలతో పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఈ నెల 9న నిర్వహించారు.

PN

**RUNA MAFI**

ఈ ఏడాది ఆగస్టు 15లోపు రెండు లక్షల రూపాయిల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నిన్న సాయంత్రం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రివర్గం ఇందుకు ఆమోదం తెలిపింది. శాసనసభ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వస్తే రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... 2018 డిసెంబర్ 12వ తేది నుంచి 2023 డిసెంబర్ 9వ తేదిల మధ్య రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు. త్వరలోనే దీనికి సంబంధించిన అర్హతా ప్రమాణాలతో జీవో విడుదల చేస్తామన్నారు. ఈ రుణమాఫీ కోసం ప్రాథమికంగా ప్రభుత్వానికి 31 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశామని, ఈ మాఫీతో సుమారు 40 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. రైతుబంధు స్థానంలో తీసుకురానున్న రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, డి. శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో మంత్రివర్గ ఉప కమిటీ ఏర్పాటు చేశామని, రైతు ప్రతినిధులు,

రైతు సంఘాలతో చర్చించి వచ్చే నెల 15లోపు కమిటీ నివేదిక అందజేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

MSL

**NALGONDA- PRAJAVANI**

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వచ్చే సోమవారం నుంచి అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దారులతో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దూరప్రాంతాల ప్రజలు జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో... సమస్య పరిష్కారానికి ప్రతి మండలంలో ప్రత్యేక అధికారులను నియమించామని పేర్కొన్నారు.

PTC,NALGONDA

**SANGAREDDY-DHARANI**

సంగారెడ్డి జిల్లాలో ధరణి భూ సమస్యల పరిష్కారానికి వేగవంతం చేయాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ధరణి భూ సమస్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... భూ బాధితుల

దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, రైతులను ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు.

PTC, SANGAREDDY

**NIRMAL- COMPLAINTS**

ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడానికి ఇకపై ప్రతి రోజు ఫిర్యాదులను స్వీకరిస్తామని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణితో పాటు మిగతా పని దినాలలో కూడా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజల ఫిర్యాదులను స్వీకరించడానికి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేశామన్నారు. ఫిర్యాదుకు రసీదులు తీసుకుని, ఫిర్యాదుల పురోగతిని సంబంధింత శాఖల వారిగా ఆన్ లైన్ లో పర్యవేక్షిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

PTC, Nirmal

**Neet-విద్యార్థి సంఘాలు:**

నీట్ పరీక్షను, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ -NTA నూ వెంటనే రద్దు చేసి, పరీక్షను తిరిగి నిర్వహించాలని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ డిమాండు చేశారు. పలు విద్యార్థి సంఘాల నాయకులతో కలసి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

నివాసాన్ని చుట్టుముట్టేందుకు ప్రయత్నించటంతో వారిని పోలీసులు నల్లకుంట పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ... నీట్ పరీక్ష రద్దు చేసి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ విషయమై తమకు అపాయింట్ మెంటు దొరకకపోవటంతో, ఐక్య యువజన, విద్యార్థి సంఘాల నాయకులందరూ కేంద్ర మంత్రి నివాసం వద్ద నిరసన తెలిపే ప్రయత్నం చేశామన్నారు. నీట్ విద్యార్థుల డిమాండ్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్ళాలని ఆయన కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. పేపర్ లీకేజీపై సుప్రీం కోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలన్నారు. NSUI, AISF, SFI, PDSU సహా పలు విద్యార్థి సంఘాల నాయకులు ఈ నిరసనలో పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాయగా, తెలుగు రాష్ట్రాల నుండి 60 వేల మంది పైగా విద్యార్థులు హాజరయ్యారు.

ఇలా ఉండగా, నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండు చేస్తూ, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రతినిధి చనగాని దయాకర్ హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దీక్ష చేపట్టారు. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి, CBI తో విచారణ జరపించాలని కోరారు. NTA డైరెక్టర్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండు చేస్తూ, విశ్వ విద్యాలయం మెయిన్ లైబ్రరీ వద్ద దీక్ష చేపట్టారు. పలువురు విద్యార్థి నాయకులూ ఆయనకు సంఘీభావం తెలిపారు.

MSL

**BJP-ధర్నా:**

గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షలో ఒకటికి వెయ్యిమంది చొప్పున క్వాలిఫై చేయాలని డిమాండు చేస్తూ బీజేపీ రాష్ట్ర యువ మోర్చా TGPSC కార్యాలయం ఎదుట నిరసన చేపట్టింది. విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై కమిషన్ ఎదుట ధర్నా చేసిన బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో పోస్టులను అదనంగా చేర్చాలని, 25 వేల టీచర్ పోస్టులతో మెగా DSC నిర్వహించాలని డిమాండు చేశారు. హామి ఇచ్చినట్టుగా  జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు. మోర్చా రాష్ట్ర అధ్యక్షులు S మహేందర్ మాట్లాడుతూ, నిరుద్యోగుల పక్షాన మోర్చా పోరాడుతుందన్నారు.

MSL

**JUPALLY MINISTER**

ఆదివాసీ మహిళలపై దాడులు చేసేవారిని ప్రభుత్వం ఉపేక్షించబోదని, కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి తాండకు చెందిన  ఆదివాసీ  మహిళను మంత్రి ఈ ఉదయం పరామర్శించారు. బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ... ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని చెప్తూ...  2 లక్షల రూపాయిల ఆర్థిక సహాయం ప్రకటించారు. వారి ముగ్గురు ఆడపిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తామని మంత్రి చెప్పారు. పనికి రావడం లేదని, చెంచు మహిళపై అదే గ్రామానికి చెందిన యాజమని ఆదివాసి మహిళపై అమానుష దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే.

PTC, NAGARKARNOOL

**SPOORTHI:**

ఈ ఏడాది UPSC ర్యాంకులు సాధించిన ర్యాంకర్ల బృందం స్ఫూర్తి పేరిట – వందమంది పేద బాలికలకు సుకన్యా సమృద్ధి ఖాతాలకు నిధులు సమకూర్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం కాంపస్ లో Jama-i-Osmania తపాలా కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విషయాన్ని పోస్టు మాస్టర్ జనరల్ TM శ్రీలత తెలియజేశారు. మంచి ఉద్దేశ్యం కోసం నిధులు సమకూర్చిన ర్యాంకర్లను ఆమె అభినందించారు.

MSL

**WEATHER UPDATE**

తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు  తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. కాగా, రేపు పలుచోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. కాగా,  ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, జనగాం, సిద్ధిపేట్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చెల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు రేపు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

PN

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిన్న రాత్రి భారీ వర్షం కురిసింది. సాయంత్రం నుంచి రాత్రి వరకు వర్షం కురవడంతో పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా నీరు చేరింది.

PTC, SIRICILLA

**SIRICILLA SEASONAL**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని  రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనుల ప్రణాళిక పూర్తి చేయాలని చెప్పారు. నిల్వ నీళ్లు ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, ప్రతి ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా మంగళ, శుక్రవారాల్లో డ్రై డే పాటించాలని కలెక్టర్ సూచించారు.

PTC, Siricilla